Field Trip to

# Electrical Substation

On 24th July 2019

Organised by Department of **Physics**





# అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ విద్యార్థులు విద్యుత్ ఉపకేంద్ర సందర్శన



అవనిగడ్డ, జులై 25 (నేటి మనదేశమ్ ప్రతినిధి): అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న మూడవ సంవత్సరం బి.యస్సీ. విద్యార్థులు , ఛాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టమ్ కరికులమ్ లో భాగంగా ఫీల్డ్ ట్రిప్ కు వెల్లసివుంటుంది. అందుకొరకు కళాశాలలోని భౌతిక శాస్త్ర విభాగ అధిపతి మరియు వైస్ ప్రిన్సిపాల్ అయిన భోగాది సుబ్రహ్మణ్యేశ్వర రావు మరియు భౌతిక శాస్త్ర అధ్యాపకులు కె. అజెయ్ కుమార్‌లు విద్యార్థులను అవనిగడ్డలో ఉన్న విద్యుత్ ఉప కేంద్రానికి తీసుకుని వెళ్ళారు. విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్ జి. వెంకటరాజు విద్యార్థులకు విద్యుత్ ఉత్పత్తి చేసే ప్రదేశం నుండి సబ్ స్టేషన్‌కు చేరే వరకు జరిగే అన్ని ప్రక్రియలు వివరించారు. విద్యుత్ ఉప కేంద్రంలో ఉపయోగించే స్టెప్ అప్ ట్రాన్స్ ఫార్మర్, స్టెప్ డౌన్ ట్రాన్స్ ఫార్మర్ ల గురించి వివరించారు. ఉప కేంద్రం నుండి ఫీడర్ల ద్వారా ఇంటింటికీ పవర్ డిస్ట్రిబ్యూషన్ ఎలా జరుగుతుందో ప్రాక్టికల్ గా విద్యార్థులకు అర్థం అయ్యే విధంగా తెలియజేశారు ఇదే సందర్భంలో ఆన్ లైన్ లో విద్యుత్ బిల్లులు చెల్లించే విధానాన్ని ఆండ్రాయిడ్ ఫోన్ల ద్వారా వివరించారు. విద్యార్థు లందరూ ఆన్ లైన్ లో విద్యుత్ బిల్లులు చెల్లిస్తూ, మిగిలిన వారికి ఈ ప్రక్రియను వివరించాలని, తద్వారా సమయాన్ని ఆదా చేసుకోవాలని విద్యార్థులకు జి. వెంకటరాజు విజ్ఞప్తి చేసారు. విద్యార్థులు ఉత్సాహంగా తెలియని విషయాలు, ఫీల్డ్ ట్రిప్ ద్వారా తెలుసు కున్నామని సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థులు తమ తమ గ్రా మాలలో ఆన్‌లైన్ ద్వారా విద్యుత్ బిల్లులు చెల్లించే విధా నాన్ని అందరికీ తెలియజేస్తామని విద్యుత్ అధికారులకు హామీ ఇచ్చారు. వైస్ ప్రిన్సిపాల్ భోగాది సుబ్రహ్మణ్యేశ్వర రావు మాట్లాడుతూ చదువుతోపాటు విద్యార్థులకు అన్ని విషయాలు ప్రాక్టికల్ గా నేర్పిస్తూ, వారి అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.